729) సామంతం / సారాంగ

ప॥ ఇంతట గావగదే ఇందిరానాయక నన్ను । పంతాన గాకాసురని బాలించినట్లు ॥

చ॥ దించని పంచభూతాల దేహము మోచితిగాన । నించిన యజ్ఞానమున నిన్ను నెరగ ।
పంచేంద్రియములచే బట్టువడ్డ వాడ గాన । యెంచరాని పాపములే యిన్నియు జేసితిని ॥

చ॥ మిన్నువంటి జఠరాగ్ని మింగి వున్న వాడగాన । కన్నవెల్లా వేడివేడి కిష్టపడితి ।
పన్నిన సంసారపుబ్రమ బడ్డవాడగాన । అన్నిటా దేవతలకు సరిగాపనైతి ॥

చ॥ ఆతుమలో నీ వుండే భాగ్యము గలవాడగాన । చైతన్యమున నీకు శరణంటిని ।
నీతితో శ్రీవేంకటేశ నీ పాలివాడగాన । బాతితో సర్వము నీ కొప్పనము సేసితిని ॥